**యుకీ భాంబ్రి**

భారత టెన్నిస్ క్రీడాకారుడు యుకీ భాంబ్రి దుబాయ్ డబుల్స్ విజేతగా నిలిచాడు. దుబాయ్ ఏటీపీ 500 టోర్నీ మార్చి 2న జరిగిన ఫైనల్లో యువీ–అలెక్సీ పాపిరిన్ జోడీ హ్యారీ హెలివోరా–హెన్రీ ప్యాటెన్‌పై విజయం సాధించింది.

**విదర్భ:** రంజీ టోర్నీలో విదర్భ విజేతగా నిలిచింది. కేరళతో జరిగిన పోరు మార్చి 2న డ్రా అయ్యింది. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో విదర్భ టైటిల్ విజేతగా నిలిచింది. విదర్భకు ఇది మూడో ట్రోఫీ కావడం విశేషం.

# యూరప్ కల.. నెరవేర్చుకోండి ఇలా!

**యూరప్ అనేక మంది కలల గమ్యస్థానం. చారిత్రక, సాంస్కృతికతతో పాటు ఆధునికతకు సమన్వయంగా నిలుస్తున్న ఖండం. షెంగెన్ వీసా వేర్వేరు యూరోపియన్ దేశాలను సందర్శించేందుకు అవకాశం కల్పిస్తుంది. 2025లో యూరప్ పర్యటనకు సిద్ధమయ్యేవారు షెంగెన్ వీసా పొందే విధానం గురించి తెలుసుకోండి.**

## షెంగెన్ వీసా మార్గదర్శి

**ఏమిటీ ఈ వీసా?**

- షెంగెన్ వీసా అనేది తాత్కాలిక ప్రయాణ అనుమతి. ఇది 29 షెంగెన్ దేశాల్లో 90 రోజులు (180 రోజుల వ్యవధిలో) వరకు బస చేసే అవకాశం కల్పిస్తుంది. ఒకే వీసాతో వివిధ దేశాల్లో తేలికగా ప్రయాణించేందుకు ఇది ఉపయుక్తం.

**ఎవరికి అవసరం?**

- భారత పాస్‌పోర్టు కలిగినవారు షెంగెన్ దేశాలకు వెళ్లాలంటే తప్పనిసరిగా ఈ వీసా తీసుకోవాలి. పర్యాటకం, వ్యాపారం లేదా కుటుంబసభ్యులను కలవడం వంటి ఏదైనా ఈ వీసా లేకుండా ప్రవేశించలేరు.

**షెంగెన్ వీసా రకాలు**


- ప్రయాణ ఉద్దేశాన్ని ఆధారంగా చేసుకుని, కింది వీసాల్లో ఒకదానికి దరఖాస్తు చేసుకోవాలి.
- టూరిస్ట్ వీసా– పర్యటనలు, విహారయాత్రల కోసం.
- బిజినెస్ వీసా– సమావేశాలు, కాన్ఫరెన్స్‌లు, వ్యాపార సంబంధిత కార్యక్రమాలకు.
- ఫ్యామిలీ విజిట్ వీసా– షెంగెన్ దేశాల్లో కుటుంబ సభ్యులను కలుసుకునేందుకు.
- ట్రాన్సిట్ వీసా–ఇతర దేశాలకు ప్రయాణించేటపుడు షెంగెన్ ప్రాంతం గుండా వెళ్లే ప్రయాణికుల కోసం.

**ఎక్కడ దరఖాస్తు చేసుకోవాలి?**

1) ప్రధానంగా వెళ్లే దేశ రాయబార కార్యాలయంలో
2) ఒకటి కంటే ఎక్కువ దేశాలు సందర్శిస్తే, ఎక్కువ రోజులు గడిపే దేశ రాయబార కార్యాలయంలో.
3) అన్ని దేశాల్లో సమాన కాలం బస చేస్తే ప్రయాణం ప్రారంభించే దేశ రాయబార కార్యాలయంలో.

**రుసుము**

- వయోజనులు– 80 యూరోలు (సుమారు రూ. 7200)
- 6–12 ఏండ్ల పిల్లలు– 40 యూరోలు (సుమారు రూ. 3600)
- 6 ఏండ్లలోపు పిల్లలు– ఉచితం
- వీఎఫ్ఎస్ సేవా రుసుము– 20–25 యూరోలు (రూ. 1800–2200)




**ప్రాసెసింగ్ సమయం**

- సాధారణంగా 15–30 రోజులు
- ప్రయాణానికి కనీసం 45–60 రోజులు ముందుగా దరఖాస్తు చేసుకుంటే మంచిది.

**అవసరమైన పత్రాలు**

- దరఖాస్తు ఆమోదం పొందేందుకు కొన్ని పత్రాలు సిద్ధంగా ఉంచుకోవాలి. అవి..

1) చెల్లుబాటయ్యే పాస్‌పోర్ట్ (కనీసం 6 నెలల గడువు ఉండాలి. 2 ఖాళీ పేజీలు ఉండాలి)

- పూర్తిగా నింపిన, సంతకం చేసిన దరఖాస్తు పత్రం
- ఇటీవల తీసిన పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు (షెంగెన్ నియమం ప్రకారం)
- ఫ్లైట్ రిజర్వేషన్లు (కచ్చితమైన బుకింగ్‌లు. టికెట్లు కొనవలసిన అవసరం లేదు)
- వసతి ధ్రువీకరణ (హోటల్ బుకింగ్ లేదా అతిథేయుల నుంచి ఆహ్వాన పత్రం)
- కనీసం 30,000 యూరోలు. వైద్య ఖర్చులు కవర్ చేసే ట్రావెల్ ఇన్సూరెన్స్
- బ్యాంక్ స్టేట్‌మెంట్లు, ఆదాయ పన్ను రిటర్నులు (ఆర్థిక స్థిరత్వ నిర్ధారణ)
- ప్రయాణం గురించి వివరించే లేఖ (మిమ్మల్ని ఎందుకు అనుమతించాలనే వివరణ)

**వీసా పొందే చిట్కాలు**

- త్వరగా మొదలు పెట్టండి– దరఖాస్తు ప్రక్రియ ముందుగా ప్రారంభించండి
- పూర్తిగా సమర్పించండి– ఫామ్, పత్రాల్లో పొరపాట్లు లేకుండా చూసుకోవాలి.
- కాపీలు ఉంచుకోండి– సమర్పించిన అన్ని పత్రాల ప్రతులను భద్రంగా ఉంచుకోవాలి.
- ప్రణాళిక సిద్ధం చేసుకుని, ఈ విధానాన్ని పాటిస్తూ షెంగెన్ వీసా పొందడం సులభం. ముందుగా దరఖాస్తు చేసుకుని, పత్రాలను పూర్తిగా సమర్పించి, యూరప్ అందాలను ఆస్వాదించాలనే కలను నెరవేర్చుకోండి.

**మరిన్ని వివరాలకు**

AXA Schengen: భారతీయులు షెంగెన్ వీసా ఎలా దరఖాస్తు చేసుకోవాలో తెలుసుకోండి.

- Indian Express: భారతీయులకు మల్టీ–ఎంట్రీ షెంగెన్ వీసా అధికకాలం చెల్లుబాటయ్యే అవకాశం.
- Bajaj Finserv: భారతీయుల కోసం షెంగెన్ వీసా మార్గదర్శిని.

**షాజి మోహన్ మల్లిపల్లి**
ఓవర్సీస్ మేనేజర్
అభ్యాస్
ఎడ్యు టెక్నాలజీస్



**4వ పేజీ తరువాయి..**

పైనే ఆధారపడి ఉంటాయి. ప్రపంచంలో అతిపెద్ద ఖండతీరపు అంచు రష్యా ఉత్తర భాగాన గల సైబీరియా ఖండతీరం. ఇది 1500 కిలోమీటర్ల వెడల్పును కలిగి ఉంది. మొత్తం సముద్ర విస్తీర్ణంలో ఖండతీర విస్తీర్ణం 7.6%.

**ఖండతీరపు వాలు:** అత్యధిక వాలు కలిగిన ప్రాంతం. ఇది 200 మీటర్ల నుంచి 3000 మీటర్ల లోతు వరకు ఉంటుంది. మొత్తం సముద్ర విస్తీర్ణంలో దీని వాటా 15%. దీని పైన పురాతనకాలపు నదుల క్రమక్షయ జాడలైన సముద్ర అగాథ దరులు ఉంటాయి.

**మహా సముద్ర మైదానాలు:** 3000 మీటర్ల నుంచి 6000 మీటర్ల లోతు వరకు గల ప్రాంతం. ప్రపంచంలోకెల్లా అత్యంత చదునుగా, సమతలంగా ఉండే ప్రాంతాలు క్లే, స్లిట్ అవక్షేపాలు కింది భాగంలో ఉంటాయి. మొత్తం సముద్ర విస్తీర్ణంలో దీని వాటా 76.2%.

**మహాసముద్ర అగాథాలు:** 6000 మీటర్ల కంటే లోతైన ప్రాంతాలు. ఇవి దాదాపు పలకల సరిహద్దుల వద్ద ఏర్పడతాయి. మొత్తం ఇప్పటివరకు 57 అగాథాలను గుర్తించారు.

- పసిఫిక్ మహాసముద్రంలో 32 అగాథాలు ఉన్నాయి. ఇక్కడ లోతైన అగాథం మేరియానా లేదా చాలెంజర్ అగాథం. ఇది మిండనోవా ద్వీపం వద్ద ఉంది. ఈ అగాథ లోతు 11,034మీటర్లు.
- అట్లాంటిక్ మహాసముద్రంలో 19 అగాథాలున్నాయి. లోతైన అగాథం నెప్స్ లేదా ప్యూర్టోరికా లేదా మిల్వాకీ అగాథం. దీని లోతు 8,380 మీటర్లు.
- హిందూ మహాసముద్రంలో ఆరు అగాథాలున్నాయి. లోతైనది జావా అగాథం లేదా సుండ అగాథం. దీని లోతు 7450 మీటర్లు.

**ఇతర సముద్ర స్వరూపాలు**

**మిడ్ ఓషియానిక్ రిడ్జ్:** సముద్ర మధ్య భాగంలో సముద్ర అడుగు నుంచి ఏర్పడిన పర్వత శృంకలం అట్లాంటిక్ సముద్రంలోని అట్లాంటిక్ రిడ్జ్. దీనికి ఉదాహరణ ఈ రిడ్జ్ ఉత్తర భాగాన ఒక ప్రదేశమే ఐస్‌లాండ్ దేశం.

**సీమౌంట్:** ఇవి కూడా సముద్రపు అడుగుభాగం నుంచి ప్రారంభమైన పర్వతాలే కానీ సముద్ర ఉపరితలం కిందనే ఉంటాయి. ఇవి అగ్నిపర్వత ప్రక్రియ వల్ల ఏర్పడతాయి. పసిఫిక్‌లోని ఎంపరర్ సిమెంట్ దీనికి ఉదాహరణ.

**గయోడ్స్:** పర్వత ఉపరితలం శిఖరంలాగా కాకుండా బల్లపరుపుగా ఉండే సముద్ర అంతర్భాగ పర్వతాలను గయోడ్స్ అంటారు. ఇవి సముద్ర ప్రవాహాల క్రమక్షయం వల్ల ఏర్పడ్డాయి.

## Scholarships

| | |
|---|---|
| **Scholarship Name :** | **Alstom India Scholarship 2024-25: Phase-III** |
| **Description**: | Alstom India is offering this scholarship with an aim to provide financial support to students across India to help them pursue their higher education and prevent them from dropping out. |
| **Eligibility:** | Students studying in any year of ITI/Diploma, general graduation, or professional graduation in STEM courses for FY 2024-25 can apply. Applicants must have secured at least 60% marks in their previous academic year/semester. The annual family income of the applicants must be less than or equal to INR 6,00,000 from all sources. The scholarship is open to students studying in locations such as Coimbatore (Tamil Nadu), Madhepura (Bihar), Sri City (Andhra Pradesh), or Vadodara (Gujarat) at specified colleges. |
| **Prizes & Rewards:** | Up to INR 75,000 (one-time) |
| **Last Date to Apply:** | 04-05-2025 |
| **Application mode:** | Online applications only |
| **Short Url:** | www.b4s.in/namasthe/AISDG8 |
| **QR Code:** | https://d2w7l1p59qkl0r.cloudfront.net/static/images/scho-media/alstom-india-scholarship-for-iti-diploma-courses-2024-251741865483.png |

| | |
|---|---|
| **Scholarship Name :** | **South Asia Postgraduate Excellence Award 2025** |
| **Description**: | South Asia Postgraduate Excellence Award, 2025 is offered by the University of Nottingham. It aims to assist high-achieving international students from South Asia by covering a portion of their full-time Master's tuition fees at the university. |
| **Eligibility:** | Open to residents of specific South Asian countries including India. Applicants must be classed as an overseas student for fee purposes. They must hold an offer to pursue full-time Master's program for the academic session 2025-26. |
| **Prizes & Rewards:** | Up to £8,000 (approx. ₹8,51,016) towards tuition fees. |
| **Last Date to Apply:** | 14-05-2025 |
| **Application mode:** | Online applications only |
| **Short Url:** | www.b4s.in/namasthe/SAPE1 |
| **QR Code:** | https://d2w7l1p59qkl0r.cloudfront.net/static/images/scho-media/south-asia-postgraduate-excellence-award-20251741865981.png |

| | |
|---|---|
| **Scholarship Name :** | **SBIF Asha Scholarship Program for Overseas Education 2024-25** |
| **Description**: | The SBIF Asha Scholarship Program for Overseas Education Students, one of India's largest scholarship programs, is an initiative of the SBI Foundation under its education vertical - Integrated Learning Mission (ILM). This scholarship aims to provide financial assistance to meritorious students from low-income families across India, ensuring the continuity of their education. |
| **Eligibility:** | Open to Indian students belonging to SC and ST categories pursuing a master's or postgraduate course (any year) at a premier university or college outside India. They should have secured at least 75% marks or above in their previous academic year, with a gross annual family income of up to INR 6,00,000. |
| **Prizes & Rewards:** | Up to INR 20,00,000 or 50% of course-related expenses (whichever is less) |
| **Last Date to Apply:** | 31-03-2025 |
| **Application mode:** | Online applications only |
| **Short Url:** | www.b4s.in/namasthe/SBIFS12 |
| **QR Code:** | https://d2w7l1p59qkl0r.cloudfront.net/static/images/scho-media/sbif-asha-scholarship-program-for-overseas-education-2024-251739532940.png |